## జేఎన్‌టీయూ సందర్శన

కేపీహెచ్‌బీకాలనీ: హిమాచల్‌ప్రదేశ్ పట్టణ,గ్రామీణ ప్రణాళిక, గృహ నిర్మాణం, సాంకేతిక విద్య, వృత్తి, విద్యా, పారిశ్రామిక శిక్షణ శాఖ మంత్రి రాజేష్ ధర్మాణి శనివారం జేఎన్‌టీయూహెచ్‌ను సందర్శించారు. తెలంగాణలోని ప్రముఖ విశ్వ విద్యాలయాల పర్యటనలో భాగంగా శనివారం ఆయన జేఎన్‌టీయూను సందర్శించగా వీసీ డాక్టర్ బాలకిష్టారెడ్డి, రెక్టర్ డా. కె. విజయకుమార్ రెడ్డి, రిజిస్ట్రార్ డా. కె. వెంకటేశ్వరరావు మంత్రి బృందానికి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వివిధ విభాగాల అధిపతులను పరిచయం చేసి, వారు విశ్వ విద్యాలయం అభివృద్ధికి అందిస్తున్న సేవలను మంత్రి బృందానికి వివరించారు. రిజిస్టార్ వెంకేటశ్వరరావు విశ్వ విద్యాలయం దిశ, లక్ష్యాల సాధనలపై పవర్‌పాయింట్ ప్రెజంటేషన్ ఇచ్చారు.



## జేఎన్టీయూలో హిమాచల్ మంత్రి రాజేశ్ ధర్మాణి

**హైదరాబాద్ సిటీ, వెలుగు:** తెలంగాణ యూనివర్సిటీల పర్యటనలో భాగంగా హిమాచల్ ప్రదేశ్ మంత్రి రాజేశ్ ధర్మాణి శనివారం జేఎన్టీయూహెచ్‌ను సందర్శించారు. తొలుత రెక్టర్ కె. విజయకుమార్ రెడ్డి, రిజిస్ట్రార్ కె. వెంకటేశ్వరరావు మంత్రి బృందానికి స్వాగతం పలికారు. వర్సిటీ లక్ష్యాలు, సాధనలపై పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. ఈ సందర్భంగా ఎగ్జామ్స్ సెల్, జే హబ్, ఇన్‌క్యుబేషన్ సెంటర్ తదితర పురోగతిపై రాజేశ్ ధర్మాణి వివరాలు అడిగి తెలుసుకున్నారు. పరీక్షా విధానాల్లో మార్పులు, ఆటో



మేటెడ్ క్వశ్చన్ పేపర్ల తయారీ, ఆధునిక మూల్యాంకన విధానాలు, రికార్డుల డిజిటలైజేషన్ అంశాలపై చర్చించారు.

# జేఎన్టీయూ విద్యా విధానాలు భేష్

**హిమాచల్‌ప్రదేశ్ మంత్రి రాజేశ్ ధర్మాణి**


కూకట్‌పల్లి, జనవరి, 18 (ఆంధ్రజ్యోతి): జేఎన్టీయూలో మారుతున్న కాలనీకి అనుగుణంగా టెక్నాలజీనీ ఉపయోగిస్తూ ఉన్నతమైన విద్యను అందిస్తున్నారని హిమాచల్‌ప్రదేశ్ గృహ నిర్మాణ, సాంకేతిక విద్య మంత్రి రాజేశ్ ధర్మాణి పేర్కొన్నారు. తెలంగాణలోని ప్రముఖ విశ్వవిద్యాలయాల పర్యటనలో భాగంగా శనివారం ఆయన జేఎన్టీయూని సందర్శించారు. వర్సిటీ డైరెక్టర్ విజయ్‌కుమార్‌రెడ్డి, రిజిస్ట్రార్ వెంకటేశ్వర్‌రావు



మంత్రి రాజేష్ ధర్మాణితో వర్సిటీ వీసీ బాలకృష్ణారెడ్డి, డైరెక్టర్ విజయ్‌కుమార్‌రెడ్డి, రిజిస్ట్రార్ వెంకటేశ్వర్‌రావు

మంత్రి బృందానికి స్వాగతం పలికి విద్యార్థులకు అందిస్తున్న సాంకేతిక విద్య గురించి వివరించారు. జే-హబ్, ఇంక్యుబేషన్ సెంటర్ పురోగతి, పరీక్షల విదానంలో మార్పులు, ఆటోమెటేడ్ ప్రశ్నపత్రాల తయారీ, ఆధునిక మూల్యంకన విధానాలు, రికార్డుల డిజిటలైజేషన్ సహా పలు అంశాలపై వీసీ బాలకృష్ణారెడ్డితో కలిసి చర్చించారు. ఈ సందర్భంగా యూనివర్సిటీలో అమలు చేస్తున్న విధానాలను మంత్రి అభినందించారు.

# ఎగిరిపోదాం.. ఎదిగిపోదాం



...రాడు, హైదరాబాద్, న్యూస్‌టుడే, కూకట్‌పల్లి

జవహర్‌లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయంలోని ఇంజినీరింగ్ విద్యార్థులకు విదేశాల్లో ఉపాధి అవకాశాలను కల్పించడానికి వర్సిటీ అధికారులు వినూత్న కార్యాచరణను సిద్ధం చేశారు. విదేశాల్లో ఉన్నతస్థాయి ఉద్యోగాలు చేస్తూ.. సాఫ్ట్‌వేర్ సంస్థల అధిపతులుగా ఉన్న పూర్వ విద్యార్థుల సహకారంతో ఇక్కడి విద్యార్థులకు ఇంటర్న్‌షిప్‌లు.. ఫెలోషిప్‌లు.. ఉద్యోగాలు ఇప్పించేలా అభ్యర్థించనున్నారు.

**ఆలోచనలు.. నైపుణ్యాలుంటే చాలు**

ఇంజినీరింగ్ విద్యార్థుల్లో ప్రతిభ ఉన్నా వినూత్న ఆలోచనలు, నైపుణ్యాలు లేకపోవడంతో చాలామందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభించడం లేదు. దీంతో కొత్తిగా బహుళజాతి సంస్థలు ప్రాంగణ నియామకాలపై ఆసక్తి చూపడం లేదు. ఈ అంశాలను గమనించిన జేఎన్‌టీయూ అధికారులు విదేశాల్లోని పూర్వవిద్యార్థులను సంప్రదిస్తే.. వారు సకారాత్మకంగా స్పందిస్తారనే భావనతో వచ్చేనెల 8, 9 తేదీల్లో క్యాంపస్‌లో జరుగనున్న గ్లోబల్ అలుమ్ని మీట్ వేదికగా చేసుకున్నారు.

- జేఎన్‌టీయూ విద్యార్థులకు విదేశాల్లో ఉపాధి అవకాశాల కల్పనకు కసరత్తు
- పూర్వ విద్యార్థుల సహకారంతో ఇంటర్న్‌షిప్‌లు

**సహకారం కోరనున్నాం**

- ప్రొఫెసర్ వి.బాలకిష్టారెడ్డి, ఇన్‌ఛార్జి వీసీ, జేఎన్‌టీయూ



విదేశాల్లోని పూర్వవిద్యార్థులను కలిసి జేఎన్‌టీయూ విద్యార్థులకు వారి సంస్థల్లో ఇంటర్న్‌షిప్ అవకాశాలివ్వాలని కోరతాం. ఎంటెక్, పీహెచ్‌డీ విద్యార్థులకు విదేశీ వర్సిటీల్లో ఫెలోషిప్‌లు ఇప్పించేందుకు సహకారమందించాలని వివరాలతో కూడిన జాబితాను అందించనున్నాం.

- అలుమ్నికి విదేశాల్లో ఉంటున్న 18వేల మంది పూర్వ విద్యార్థులు వచ్చే అవకాశాలుండడంతో వారితో ప్రత్యేకంగా సమావేశమై ప్రస్తుత విద్యార్థుల్లో అర్హులైన వారి ప్రతిభను వివరించనున్నారు.

ఒక్కోదేశం, ప్రాంతంలో నివాసముంటున్న పూర్వ విద్యార్థుల్లో ఒకరిద్దరిని ప్రతినిధులుగా నియమించి వారితో ఇక్కడున్న వర్సిటీ అధికారులు ఆన్‌లైన్ ద్వారా సమావేశాలను నిర్వహించనున్నారు.

- పూర్వవిద్యార్థుల వృత్తి, వ్యక్తిగత వివరాలను యూనివర్సిటీ అధికారులు సేకరించి విశ్వవ్యాప్త అనుసంధానం (గ్లోబల్ కనెక్టివిటీ) చేయనున్నారు.

**విశ్వవ్యాప్త అనుసంధానం...**



జేఎన్‌టీయూలో చదివి విదేశాల్లో స్థిరపడిన పూర్వ విద్యార్థుల్లో ఎక్కువమంది అమెరికాలో ఉండగా.. బ్రిటన్, ఆస్ట్రేలియా, న్యూజిలాండ్‌లో చాలామంది ఉన్నారు.

- ఇక్కడి పూర్వ విద్యార్థులు 30శాతం మంది సొంతంగా సాఫ్ట్‌వేర్, ఇతర సంస్థలను నిర్వహిస్తుండగా... 70శాతం మంది బహుళజాతి సంస్థల్లో సీఈవోలు, సీవోవోలుగా పనిచేస్తున్నారు.

- విద్యా రంగంలో వస్తున్న మార్పులు, చేర్పులు పరిశోధనలను గ్లోబల్ కనెక్టివిటీ ద్వారా మరింత పెంపొందించనున్నారు. ఆస్థేయు, పరిశోధనలు, ప్రాజెక్ట్ అభివృద్ధిలో వారి సహకారం తీసుకోవాలని నిర్ణయం తీసుకున్నారు.

# జేఎన్‌టీయూను సందర్శించిన హిమాచల్ ప్రదేశ్ మంత్రి



**నవతెలంగాణ-కేపీహెచ్‌బీ**

జవహర్‌లాల్ నెహ్రూ టెక్నలాజికల్ యూనివర్సిటీ హైదరాబాద్‌ను హిమాచల్ ప్రదేశ్ రాష్ట్రం మంత్రి రాజేష్ ధర్మాణి శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా రెక్టర్ డా కె.విజయకుమార్ రెడ్డి, రిజిస్ట్రార్ డా.కె. వెంకటేశ్వర రావు, మంత్రి బృందానికి సాదర స్వాగతం పలికారు. అనంతరం రిజిస్ట్రార్, విశ్వవిద్యాలయం యొక్క దిశ, లక్ష్యాలు, సాధనలపై వివరణాత్మక పవర్‌పాయింట్ ప్రదర్శన ఇచ్చారు. వైస్-చాన్సలర్ ఇన్‌చార్జి డా. వి. బాలక్రిష్టా రెడ్డి వివిధ విభాగాల అధిపతులను పరిచయం చేశారు. వారు విశ్వవిద్యాలయం అభివృద్ధికి అందిస్తున్న కీలక పాత్రల గురించి మంత్రి బృందానికి తెలియజేశారు. ఈ పర్యటనలో ముఖ్యంగా పరీక్షల శాఖ, జే-హబ్, ఇన్‌క్యుబేషన్ సెంటర్, ఇతర ముఖ్యమైన విభాగాల్లో విశ్వవిద్యాలయం చేపడుతున్న పురోగతిపై దృష్టి సారించారు. పరీక్షా విధానాల్లో మార్పులు, ఆటోమేటెడ్ ప్రశ్నపత్రాల తయారీ, ఆధునిక మూల్యాంకన విధానాలు, రికార్డుల డిజిటలైజేషన్, పరీక్షల భద్రత వంటి అంశాలపై చర్చలు జరిగాయి. పరీక్షల ముందస్తు అనంతర కార్యకలాపాల్లో విశ్వవిద్యాలయం చూపిస్తున్న నూతనతను మంత్రి బృందం ప్రసంశించారు. జే-హబ్, ఇన్‌క్యుబేషన్ సెంటర్‌లో విద్యార్థులు, అధ్యాపకుల మధ్య నూతన ఆవిష్కరణలు, పారిశ్రామికత, సహకారంపై చేపడుతున్న కార్యక్రమాలను మంత్రి బృందం సమీక్షించింది. స్టార్టప్‌లకు మద్దతు, నూతన ప్రాజెక్టుల ప్రోత్సాహానికి తీసుకుంటున్న చర్యలను అభినందించారు. ఈ సందర్శన జేఎన్‌టీయూహెచ్‌కు విద్యా, సాంకేతిక పురోగతులను ఆవిష్కరించే అద్భుతమైన వేదికగా నిలిచింది. తెలంగాణలో అగ్రగామి విద్యా సంస్థగా విశ్వవిద్యాలయ ప్రతిష్ఠను మరింత బలపరిచింది.

# జేఎన్‌టీయూహెచ్‌ని సందర్శించిన హిమాచల్‌ప్రదేశ్ బృందం



మంత్రి రాజేష్‌ధర్మాణి బృందంతో వీసీ బాలకిష్టారెడ్డి, రెక్టార్ విజయ్‌కుమార్‌రెడ్డి, రిజిస్ట్రార్ వెంకటేశ్వరరావు

కూకట్‌పల్లి, న్యూస్‌టుడే: హిమాచల్‌ప్రదేశ్ సాంకేతిక విద్యాశాఖ మంత్రి రాజేష్‌ధర్మాణి నేతృత్వంలోని అధికారుల బృందం శనివారం జేఎన్‌టీయూహెచ్‌ను సందర్శించింది. రెక్టార్ డాక్టర్ కె.విజయ్‌కుమార్‌రెడ్డి, రిజిస్ట్రార్ డాక్టర్ కె.వెంకటేశ్వరరావు సాదరంగా స్వాగతం పలికారు. వారు ముందుగా వర్సిటీ ఇన్‌ఛార్జి వీసీ ప్రొఫెసర్ వి.బాలకిష్టారెడ్డితో భేటీ అయ్యారు. వర్సిటీ గురించి పూర్తిస్థాయిలో సమాచారాన్ని పవర్‌పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా వారికి వివరించారు. వర్సిటీలో కోర్సులు, విద్యార్థులకు అందుతున్న మెరుగైన బోధన పద్ధతులు, పరీక్షల నిర్వహణలో అవలంబిస్తున్న సరికొత్త ప్రణాళికలు, మూల్యాంకన విధానం, రికార్డుల డిజిటలైజేషన్, పరిశోధనలు, స్టార్టప్‌లకు ఇస్తున్న ప్రోత్సాహం తదితరాల గురించి చెప్పారు. అనంతరం వారు వర్సిటీలోని పరీక్షల విభాగం, జే-హబ్, ఇన్‌క్యుబేషన్ సెంటర్ తదితరాలను సందర్శించారు. పలు వివరాలను మంత్రితో కూడిన అధికారుల బృందం అడిగి తెలుసుకున్నారు. పలు విభాగాల డైరెక్టర్లు, అధ్యాపకులు పాల్గొన్నారు.

ఎంసీ ఈఈ శ్రీనివాస్, డీఈ శంకర్, ఏఈ శ్రీనివాస్, జలమండలి జీఎం ప్రభాకర్, మేనేజర్ సలోని, మాజీ కార్పొరేటర్ పగుడాల బాబురావు, డివిజన్ అధ్యక్షుడు ప్రభాకర్ గౌడ్, కాలనీ అధ్యక్షుడు దండు యాదగిరి, సాయికిరణ్, కాలనీ వాసులు పాల్గొన్నారు.

మున్సిపల్ కార్పొరేషన్ పరిధి, నిజాంపేట్‌లోని డిప్యూటీ మేయర్ క్యాంపు కార్యాలయంలో డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్‌ను 191, ఎన్‌టీఆర్ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు, కాలనీ వాసులు శనివారం కలిశారు. 191, ఎన్‌టీఆర్ నగర్‌లో వీధిదీ

పరిష్కారమే లక్ష్యంగా కృషి చేస్తున్నామని తెలిపారు. సమస్యను పరిష్కరించి, ప్రజా అవసరాలకు అనుగుణంగా మౌలిక సదుపాయాలు కల్పిస్తామన్నారు. కార్యక్రమంలో 191 ఎన్‌టీఆర్ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు, కాలనీ వాసులు పాల్గొన్నారు.

# జేఎన్‌టీయూహెచ్ సందర్శన..



హిమాచల్ ప్రదేశ్ రాష్ట్ర మంత్రి రాజేశ్ ధర్మాణి బృందంతో వీసీ బాలకృష్ణారెడ్డి, రెక్టార్ విజయకుమార్‌రెడ్డి, రిజిస్ట్రార్ వెంకటేశ్వర్‌రావు, ఆయా విభాగాల అధిపతులు

కేపీహెచ్‌బీ కాలనీ, జనవరి 18 : హైదరాబాద్‌లోని జవహర్‌లాల్ నెహ్రూ టెక్నాలజికల్ యూనివర్సిటీ ( జేఎన్‌టీయూహెచ్)ను హిమాచల్ ప్రదేశ్ రాష్ట్ర సాంకేతిక, పట్టణ, గ్రామీణ ప్రణాళిక, గృహ నిర్మాణం, వృత్తి, పారిశ్రామిక శాఖల మంత్రి రాజేశ్ ధర్మాణి సందర్శించారు. శనివారం వర్సిటీ వైస్ చాన్స్‌లర్ వి.బాలకృష్ణారెడ్డి, రెక్టార్ విజయకుమార్‌రెడ్డి, రిజిస్ట్రార్ వెంకటేశ్వర్‌రావులతో పాటు ఆయా విభాగాల అధిపతులతో మంత్రితో పాటు వచ్చిన బృందం సభ్యులు సమావేశమయ్యారు. విశ్వవిద్యాలయం దిశ, లక్ష్యాలు, సాధనలపై వివరణాత్మకమైన పవర్‌పాయింట్ ప్రదర్శనతో వివరించారు. పరీక్షల విభాగం, జే-హబ్, ఇన్‌క్యుబేషన్ సెంటర్‌తో పాటు పలు విభాగాల్లో విశ్వవిద్యాలయం చేపడుతున్న పురోగతి, పరీక్షల విధానాల్లో మార్పులు, ఆటోమేటేడ్ ప్రశ్నపత్రాల తయారీ, ఆధునిక మూల్యాంకన పద్ధతులు, రికార్డుల డిజిటలైజేషన్, పరీక్షల భద్రత వంటి అంశాలపై చర్చించారు. జే-హబ్, ఇన్‌క్యుబేటషన్ సెంటర్లలో విద్యార్థులు, అధ్యాపకుల మధ్య నూతన ఆవిష్కరణలు, పారిశ్రామికత, సహకారంపై చేపడుతున్న కార్యక్రమాలను మంత్రితో పాటు వచ్చిన బృందం సమీక్షించింది. స్టార్టప్, నూతన ప్రాజెక్టుల ప్రోత్సాహనికి తీసుకుంటున్న చర్యలను అడిగి తెలుసుకున్నారు. సందర్శన జేఎన్‌టీయూహెచ్‌కు విద్యా, సాంకేతిక పురోగతులను ఆవిష్కరించే అద్భుతమైన వేదికగా నిలిచిందని, తెలంగాణలో అగ్రగామి విద్యాసంస్థగా విశ్వవిద్యాలయ ప్రతిష్టను పెంచిందని వర్సిటీ అధికారులు తెలిపారు.

# జేఎన్‌టీయూ సందర్శన

కేపీహెచ్‌బీకాలనీ: హిమాచల్‌ప్రదేశ్ పట్టణ,గ్రామీణ ప్రణాళిక, గృహ నిర్మాణం, సాంకేతిక విద్య, వృత్తి, విద్యా, పారిశ్రామిక శిక్షణ శాఖ మంత్రి రాజేష్ ధర్మాణి శనివారం జేఎన్‌టీయూహెచ్‌ను సందర్శించారు. తెలంగాణలోని ప్రముఖ విశ్వ విద్యాలయాల పర్యటనలో భాగంగా శనివారం ఆయన జేఎన్‌టీయూను సందర్శించగా వీసీ డాక్టర్ బాలకిష్టారెడ్డి, రెక్టర్ డా. కె. విజయకుమార్ రెడ్డి, రిజిస్ట్రార్ డా. కె. వెంకటేశ్వరరావు మంత్రి బృందానికి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వివిధ విభాగాల అధిపతులను పరిచయం చేసి, వారు విశ్వ విద్యాలయం అభివృద్ధికి అందిస్తున్న సేవలను మంత్రి బృందానికి వివరించారు. రిజిస్ట్రార్ వెంకటేశ్వరరావు విశ్వ విద్యాలయం దిశ, లక్ష్యాల సాధనలపై పవర్‌పాయింట్ ప్రెజంటేషన్ ఇచ్చారు.

